# ఇంటింటికీ బీఆర్ఎస్

## వేములకు మద్దతుగా పార్టీ శ్రేణుల ప్రచారం


మోర్తాడ్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ ధరణి, బీఆర్ఎస్ నాయకులు

బాల్కొండ, నవంబర్ 28 : బాల్కొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ప్రచారం నిర్వహించారు. నమూనా ఈవీఎం ద్వారా పోలింగ్‌పై అవగాహన కల్పించారు. బాల్కొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**పింఛన్లు పెంచింది కేసీఆర్**

మోర్తాడ్, నవంబర్ 28: రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2016 చేసింది సీఎం కేసీఆర్ అని, మోర్తాడ్ నుంచే బీడీకార్మికుల పింఛన్ ప్రారంభం కావడానికి కారణం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అని మోర్తాడ్ సర్పంచ్ బోగ ధరణి అన్నారు. మంగళవారం ఆమె మోర్తాడ్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ వస్తే అమలయ్యే సంక్షేమపథకాల గురించి చెప్పారు. బాల్కొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో డీసీసీబీ డైరెక్టర్ మోత్కుభూమన్న, ఉపసర్పంచ్ గంగారెడ్డి, సత్యనారాయణ,జేసీ గంగారెడ్డి, చిన్నరాజేశ్వర్, రోహిత్, ఇంతియాజ్, బోగ ఆనంద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాల్కొండ, జలాల్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్‌లో మైనార్టీ నాయకుల చేరిక


అంకాపూర్‌లో జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

ఆర్మూర్ టౌన్, నవంబర్28: నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి సమక్షంలో ఆర్మూర్ పట్టణానికి చెందిన పలువురు ముస్లిం నాయకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారందరికీ జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ముస్లిముల అభ్యున్నతికి చేస్తున్న కృషి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్లు మైనార్టీ నాయకులు తెలిపారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అండగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి తనను మూడో సారి ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలిపించడంలో భాగస్వామ్యం కావాలని మైనార్టీ నాయకులను జీవన్‌రెడ్డి కోరారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు సుమీర్ హైమద్ పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ


బాల్కొండలో వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

బాల్కొండ, నవంబర్ 28: మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రధాన వీధులు, జాతీయ రహదారులపై సీపీ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు ఎస్సై గోపి మంగళవారం విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. అనుమతి లేకుండా, ఎలాంటి రసీదులు లేకుండా డబ్బులు తీసుకెళ్తున్న వాహనాలు సీజ్ చేసి వారిపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు అన్ని మద్యం, బెల్ట్‌షాపులను మూసివేయించినట్లు చెప్పారు.

## భీమ్‌గల్‌లో మద్యం స్వాధీనం

భీమ్‌గల్, నవంబర్ 28 : భీమ్‌గల్ పట్టణంలో మంగళవారం ఓ కారులో మద్యం తరలిస్తుండగా ఎక్సైజ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అధికారులు గుర్తించి పట్టుకొన్నారు. 16 కార్టన్లు (192) కింగ్‌ఫిషర్, 650 ఎంఎల్ బీర్ బాటిళ్లతోపాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు ఫ్లయింగ్ స్వాడ్ ఎ. రవీందర్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి. వేణు మాధవరావు తెలిపారు.

## ఎయిడ్స్‌పై అవగాహన


ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న వలంటీర్లు

మాక్లూర్, నవంబర్ 28: డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ డేను పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. హెచ్ఐవీ సంక్రమణ, నియంత్రణపై వైద్యుడు ప్రవీణ్‌రెడ్డి అవగాహన కల్పించినట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.సరిత తెలిపారు. ఎయిడ్స్ నియంత్రణపై డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లావణ్య, వైస్‌ప్రిన్సిపాల్ టి.వాసవీలత, హెచ్ఎస్ మాధురి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీనారసింహుడి డోలోత్సవం

## ముగిసిన నింబాచల క్షేత్రం బ్రహ్మోత్సవాలు

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లింబాద్రి గుట్టపై కొనసాగుతున్న శ్రీలక్ష్మీనృసింహుని కార్తికమాస బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. చివరి రోజు పుష్పయాగం ముగిసిన తర్వాత ఉత్సవ ప్రారంభంలో ఆహ్వానితులైన సకల దేవతలకు మంత్రోచ్ఛారణతో ఉద్వాసన చేశారు. ధ్వజరోహణం అనంతరం శ్రీలక్ష్మీ నృసింహుల ఉత్సవ విగ్రహాలను పల్లకీలో తీసుకొచ్చి వైభవంగా డోలోత్సవం నిర్వహించారు. అనంతరం కొండపై నుంచి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఊరేగింపుగా గుర్రపు సేవపై అలంకరించి పట్టణంలోని గ్రామాలయం వరకు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించగా..వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

–భీమ్‌గల్, నవంబర్ 28



